WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

4-1-2025





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఘనస్వాగతం



05

## మైనార్టీల కుట్టు మిషన్లు మాయం

- ఇంటి దొంగలే సూత్రధారులు..?
- కార్యాలయం సాక్షిగా దొంగతనం
- మహిళల ఆశలపై నీళ్లు
- ఠాణాలో ఫిర్యాదు చేసిన ఎంపీడీవో

అశ్వారావుపేట, మహా



04

# హస్తలాఘవమేనా!?

- ఆరాటపడుతున్న అభ్యర్థులు
- ఆసక్తి చూపని ప్రజలు
- ఖమ్మం జిల్లాలో విచిత్ర పరిస్థితి

ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయ వేడి రగులు తున్నా, ఓటర్లలో ఆసక్తి ఆవిరైపోతున్న దృశ్యం స్పష్టమవుతోంది. గతంలో ఎన్నికల వేళ గ్రామాలు రాజకీయ చర్చలతో మోగిపోతుండేవి. ఇప్పుడు ఆ ఉత్సాహం మసకబారింది. పార్టీ గుర్తుపై గెలిచిన నాయకులు పదవీకాలం పూర్తయ్యేలోపే ఇతర పార్టీల్లో చేరడం, వ్యక్తిగత ప్రయోజనాలు మాత్రమే చూసుకోవడం ప్రజలను తీవ్రంగా నిరుత్సాహపరుస్తోంది. జిల్లాలో 593 గ్రామ పంచాయతీలు ఉండగా ఎక్కడ కూడా పూర్వ రాజకీయ ఎన్నికల పరిస్థితులు కనిపించడం లేదు. నాయకుల మధ్య చర్చ తప్ప ప్రజలలో మునుపటి ప్రతిస్పందన కనిపించడం లేదు.

ఖమ్మం, మహా



| | |
|---|---|
| ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీలు | 589 |
| జిల్లాలో మొత్తం ఓటరు | 8,64,702 |
| పురుషులు | 4,18,151 |
| మహిళలు | 4,46,527 |
| థర్డ్ జెండర్స్ | 24 |
| జిల్లాలో ఉన్న బ్యాలెట్ పెట్టెలు | 3,146 |
| పెద్దవి | 2,294 |
| చిన్నవి | 825 |
| వార్డులు | 5,398 |
| పోలింగ్ కేంద్రాలు | 5,438 |



05

## సింగరేణితో మణుగూరుకు ప్రగతి

- ఓసీల విస్తరణకు ప్రజల సహకరించాలి
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

నాడు కుగ్రామంగా ఉన్న మణుగూరు నేడు పారిశ్రామికంగా తెలంగాణలోనే ఖ్యాతి గడించడం, పట్టణ ప్రగతికి సింగరేణి సంస్థ ప్రధాన కారణమని, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసినపరిసర మరియు ప్రభావిత గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు ఫర్నిచర్ పంపిణి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

FOLLOW: @ANNTELUGU
4-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## నేడు కూసుమంచి మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన



**పాలేరు , జనవరి 3, మహా:** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించనున్నట్లు ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు లోక్యతండా, 10.00గంటలకు కోక్యతండా,10.30 గంటలకు లింగారం తండా పంచాయతీలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి నూతనంగా మంజూరైన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ధర్మతండా గ్రామంలోని శ్రీలక్ష్మి తిరుపతమ్మ మాలధారణ కార్యక్రమం ఉండగా అక్కడ జరుగుతున్న కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతారని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్దిదారులకు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## సింగరేణి మహిళా కళాశాలలో అంతరిక్ష శిక్షణ ప్రారంభం



**కొత్తగూడెం, జనవరి 03, మహా:** సింగరేణి మహిళా కళాశాల నోడల్ కేంద్రంగా ఎంపికైన శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. సింగరేణి సీఈవో బలరామ్ ఆదేశాలతో, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో "భారత అంతరిక్ష రంగ భవిష్యత్ దిశ" అనే అంశంపై శిక్షణ జరుగుతుంది. మూడువారాలపాటు కొనసాగే ఈ శిక్షణలో అంతరిక్ష రంగం, శాస్త్ర సాంకేతికత విషయాలపై నిపుణుల ఉపన్యాసాలు ఉంటాయి. గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం, పీజీ చదువుతున్న వారికి ఈ శిక్షణ ప్రత్యేకంగా రూపకల్పన చేయబడింది. సింగరేణి కళాశాల విద్యార్థులలో మూడో సంవత్సరం చరిత్ర, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారు. ఆన్లైన్ ఉపన్యాసాల అనంతరం పరీక్షలు నిర్వహించి అర్హులైన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తారు. రసాయన శాస్త్ర విభాగం ప్రాధాన్య బాధ్యతలు చేపట్టిన శైలజ కి నోడల్ కేంద్ర సమన్వయ బాధ్యతలు అప్పగించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో శాస్త్ర అవగాహన పెంపొందే అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## దయానంద్ జన్మదిన వేడుకల్లో వెల్లువెత్తిన సేవా కార్యక్రమాలు



**సత్తుపల్లి, జనవరి 3: మహా:** పేదల వైద్యులుగా పేరుగాంచి ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి మకుటం లేని మహారాజు వై.యస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు వై.యస్ జగన్ స్థాపించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సత్తుపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి ప్రజాక్షేత్రంలో స్వల్ప తేడాతో ఓటమి చవిచూసి పట్టు విడవని విక్రమార్కుడిలా ప్రజాసేవే పరమావధిగా మరల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సీటు సాధించి కొన్ని అవాంతరాల కారణంగా తన అర్థాంగి మట్టా రాగమయిని ప్రజాసేవలో భాగస్వామ్యం చేస్తూ ప్రజాక్షేత్రంలో భారీ విజయం సాధించి నియోజకవర్గానికి మొదటి ఎమ్మెల్యేగా తన అర్థాంగికి కీర్తిని ప్రసాదించి అనునిత్యం నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు పొందుతున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గ్రామ గ్రామాన దయానంద్ పేరుతో అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు వ్రాత పుస్తకాలు, బ్యాగులు,పెన్నులు, వృద్ధులకు దుప్పట్లు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న పలు గ్రామాల్లో ఎమ్మెల్యే దంపతులు హాజరై కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. దయానంద్ జన్మదిన వేడుకల్లో భాగంగా బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం



**ఖమ్మం , జనవరి 03, మహా:** దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రివర్యులు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు.రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా, నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రి గారు ఆరా తీశారు. ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం జరుగుతుందని, ప్రతి రోజూ ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఫీల్డ్ లెవల్లో ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పనుల పురోగతి వివరాలు వాట్సాప్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. మున్నేరు నది ఎఫ్.ఎస్.టి. వివరాలు తెలుసుకున్న మంత్రి, గత సెప్టెంబర్ లో వచ్చిన విధంగా భారీ వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు.

### నివేదికలు ఇవ్వాలి

మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే రెండు రోజులలో పూర్తి చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్‌కు తెలిపారు. ఎన్.ఎస్.పి. సంబంధించిన భూములు, ఖమ్మం అర్బన్ లోని భూములు ఎంత సేకరించాలి, దానికి నిర్దేశించుకున్న ప్రణాళిక ఇటువంటి పూర్తి వివరాలు నివేదికలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. మున్నేరు నది బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వివరాలు, ఖమ్మం అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములలో జరిగిన ఆక్రమణలకు సంబంధించి వారం రోజులలో పూర్తి నివేదిక అందించాలని రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. భూ సేకరణ కోసం సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపేందుకు నిపుణుల కమిటీ నియమించుకోవాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చూడాలని అన్నారు.

## సావిత్రిబాయి పూలే 194వ జయంతి



**ముదిగొండ జనవరి 3(మహా న్యూస్ ):** సావిత్రి బాయి పూలే 194వ జయంతి ఐద్వా ఆధ్వర్యం లో చిరుమర్రి, ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ మాట్లాడుతూ మహిళల అభ్యుదయం కోసం హర్నిశలు శ్రమించి,వారి విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. మహిళలు సమాజంలో వివక్షకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వివక్షుల అంతం కోసం మహిళలు ఉద్యమించాలన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఖమ్మం,కోదాడ,వల్లభి రూట్లలో బస్సుల సౌకర్యాన్ని పెంచాలన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా మధిర డివిజన్ కార్యదర్శి పయ్యావుల ప్రభావతి, మండల అధ్యక్షకార్యదర్శి మందరపు పద్మావతి,కోలేటి అరుణ,మహిళా సంఘం సభ్యులు మాదారపు సంధ్య, కొండమీద సువార్త,మోర గట్టమ్మ,చావగాని లలిత, వినుకొండ రాణి,గండు పుల్లమ్మ,సుజాత,పుష్పలత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## కౌంటర్లో డబ్బులు చోరీ చేసి



**నేలకొండపల్లి, జనవరి 3 మహా:** ఖమ్మం జిలా, నేలకొండపల్లి మండల కేంద్రంలోని కొత్తా రమేష్ అనే బియ్యం వ్యాపారి దుకాణంలో చోరీకి యత్నించారు. ఇరువురు వ్యక్తులు శుక్రవారం దుకాణంలోకి వచ్చి బియ్యం కావాలని అడిగారు. ఈ మేరకు బియ్యం లో ఉన్న రకాలను చూపించేందుకు గదిలో ఉన్న బియ్యం ను తీసుకొచ్చేందుకు పక్క గదిలోకి వెళ్లిండు. అంతే పథకం ప్రకారం వచ్చిన దొంగలు కౌంటర్ లో ఉన్న నగదు ను తీసి జేబులో పెట్టుకున్నారు. అదే సమయంలో భవనం పైన ఉన్న యాజమాని సతీమణి సీసీ కెమేరా ను పరిశీలిస్తుండుగా దొంగలు కౌంటర్ లో డబ్బు తీస్తున్న దృశ్యాలను గుర్తించారు. వెంటనే యాజమానికి ఫోన్ చేసి విషయం చెప్పారు. దీంతో రమేష్ బయటకు వచ్చే సరికి ఆటో ఎక్కి పారిపోతున్నారు. వ్యాపారి కేకలు వేయటంతో స్థానికులు ఆటో ను అడ్డుకుని వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి కౌంటర్ లో తీసిన రూ.7,700 నగదు ను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు. సీసీ ఫుటేజీ కారణంగా దొంగలను పట్టుకున్నారు. సీసీ ఫుటేజీ ని పోలీసులు పరిశీలిస్తున్నారు.

# కోడి పందాలకు కఠిన చర్యలు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరిక

**ఖమ్మం, జనవరి 03, మహా:** సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో కోడి పందాలను పూర్తిగా అరికట్టడమే తమ ప్రధాన లక్ష్యమని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్పష్టంగా ప్రకటించారు. కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని, కోడి పందాల నిర్వాహకులు, ప్రోత్సాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం తథ్యమని ఆయన హెచ్చరించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక టీములు ఏర్పాటుచేసి ప్రతి డివిజన్, మండల, గ్రామ స్థాయిలో పకడ్బంధీ ప్రణాళికలు రూపొందించామన్నారు.

**కోడిపందేల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక**

కోడిపందేల నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్‌లు అద్దెకు ఇవ్వకుండా చూడడమే కాకుండా, ఇలాంటి వ్యవహారాలకు సంబంధించి సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గత సంవత్సరాల్లో కోడిపందేలకు సంబంధించిన నేరాల్లో పాల్గొన్న వారిని గుర్తించి, బైండోవర్ కేసులు నమోదు చేయాలని సూచించారు. గ్రామాల్లో కోడిపందేలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు. కోడిపందేలు, బెట్టింగ్, జూద శిబిరాలపై దాడులు చేసి నేరపూరిత కార్యకలాపాలను నియంత్రించడంలో పోలీసులు మరింత చురుకుగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు.

**చైనీస్ మాంజాపై పూర్తిస్థాయి నిషేధం**

పక్షులు, మానవ ప్రాణాలకు ముప్పు నివారణలో



కీలక చర్యలు గాలిపటాలు ఎగరడంలో ఉపయోగించే నిషేధిత చైనీస్ మాంజాపై పోలీసు శాఖ పూర్తి నిషేధం అమలు చేస్తోంది. చైనీస్ మాంజా మానవ ప్రాణాలకు, పక్షులకు, జంతువులకు గణనీయమైన హాని కలిగించే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, మాంజాను నిల్వ చేయడం, అమ్మకం చేయడం వంటి చర్యలపై కేసులు నమోదు చేయాలని కమిషనర్ ఆదేశించారు.

నిషేధిత మాంజా కలిగిన షాపులు, వ్యాపార కేంద్రాలపై దాడులు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. గాలిపటాలు ఎగురవేసేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు పాటించి భవనాల కాంపౌండ్ వాల్‌లు, రెయిలింగ్‌ల నుంచి మాత్రమే గాలిపటాలు ఎగురవేయాలని సూచించారు.

**సంక్రాంతి భద్రత పై పోలీసుల ప్రత్యేక దృష్టి**

సంక్రాంతి పండుగ వేళ భద్రతను కాపాడటం, నిషేధిత కార్యకలాపాలను అరికట్టడం కోసం పోలీసులు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. టాస్క్ ఫోర్స్ బృందాలు నాన్-బయోడిగ్రేడబుల్ ఉత్పత్తులను నిల్వచేయ డాన్ని, ఉపయోగించడాన్ని నిరోధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టనున్నాయి. కమిషనర్ స్పష్టం చేసిన విధంగా, ప్రజల భద్రతకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి సమీక్ష నిర్వహించి, నిషేధిత కార్యకలాపాలను పూర్తిగా అరికట్టడంలో పోలీసు శాఖ తన బాధ్యతలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉంది. ఈ చర్యలన్నీ సంక్రాంతి పండుగను ప్రశాంతంగా, హాని కరమైన కార్యకలా పాలు లేకుండా జరుపుకు నేందుకు తీసుకోవడం అనివార్యమని కమిషనర్ సునీల్ దత్ పేర్కొన్నారు.సంక్రాంతి సందర్భంగా భద్రత కల్పనకు ప్రతి స్థాయిలో చర్యలు చేపడుతున్నామని కమిషనర్ తెలిపారు.

## కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**ఖమ్మం, జనవరి 03 మహా:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రనూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం సాయంత్రం ఎర్రవెల్లిలోని మాజీ ముఖ్యమంత్రి నివాసాన్ని సందర్శించిన రవిచంద్ర, కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.మాజీ ముఖ్యమంత్రికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఇంకా విజయాలు సాధించేందుకు భగవంతుని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

## మహిళా విద్యతో సమాజంలో గొప్ప మార్పు



**ఖమ్మం, జనవరి 03, మహా:** మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో విద్యార్థులు ముందుకు సాగాలని, చదువనే ఆయుధంతో ఉన్నతంగా ఎదిగి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. శుక్రవారం ఖమ్మం స్థానిక మహిళా డిగ్రీ, జూనియర్ కళాశాల నందు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్, మేయర్ లు, విద్యార్థినిలు, ఉపాధ్యాయులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## మాంజా దారాలు అమ్మితే కఠిన చర్యలు :డిఎస్పి రవీందర్ రెడ్డి



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ సిబ్బంది శుక్రవారం మణుగూరు పట్టణంలో పతంగి దుకాణాలలో తనిఖీ నిర్వహించారు. చైనా మంజాతో పతంగులు ఎగురవేయడం వల్ల ప్రాణహాని ఉన్నదని, చైనా మాంజా పతంగులు ఎగురవేసే సమయంలో మనిషి మెడకు, చేతులకు ఇంకా ఎక్కడైనా శరీర భాగాలు తగిలితే ప్రాణ హాని కలిగే అవకాశం ఉందని తెలిపారు. మణుగూరు సబ్-డివిజన్ పరిధిలో పతంగి దుకాణం, షాపులలో ఎక్కడైనా ఈ చైనా మాంజాన్ని అమ్మ వద్దని దుకాణ దారులను హెచ్చరించారు. కొనుగోలు చేయడం, అమ్మడం చేయకూడదని, అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సామాజిక కార్యకర్త కు మహిళా ప్రతిభ పురస్కారం



**మణుగూరు, జనవరి 3 మహా :** మండలంలోని న్యూ పద్మగూడెం బీసీ కాలనీకి చెందిన సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి అత్యంత ప్రతిష్టాత్మక జ్యోతిబా పూలే రాష్ట్రస్థాయి ప్రతిభ పురస్కారాన్ని శుక్రవారం అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం , జ్యోతిబాపూలే ఉత్సవ కమిటీ, బీసీ సంక్షేమ సంఘం హైదరాబాద్ రవీంద్రభారతిలో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదగా జ్యోతి మహిళా ప్రతిభ పురస్కారం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తనకు అవార్డును అందించి గౌరవించారన్నారు. పూలే ఉత్సవ కమిటీకి, కైలాష్ ప్రత్యార్థి ఫౌండేషన్ , సింగరేణి సేవా సమితి మండల ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.కళాకారులకు కలల సౌధం రవీంద్రభారతిలో అవార్డు అందుకోవటం మరింత గర్వంగా భావిస్తున్నాని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, జ్యోతిబా పూలే ఉత్సవ కమిటీ సభ్యులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, జనవరి 3, మహా :** దేశ మొదటి మహిళా ఉపాధ్య యురాలు, సావిత్రిబాయి పూలే సేవలు చరిత్రలో చిరస్మరణీ యం అని, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం, మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వం పోరాడిన సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. పూలే ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు.భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు పూలే పునాది వేశారని, లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సావిత్రి బాయి ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. నేడు పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్, నాయకులు గాది కేశవరెడ్డి, గాండ్ల సురేష్, బాబు, దొడ్డపనేని మధు కుమార్ పాల్గొన్నారు.

## థియం మైనింగ్ లోకి సింగరేణి...

**భద్రాద్రి కొత్తగూడెం, మహా :** బొగ్గు ఉత్పత్తిలో 136 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ పునరుద్ధాదక ఇంధన వనరుల వినియోగంపైన దృష్టి సారించి అందుకు అనుగుణంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్తోందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. ఐఐటీ హైదరాబాద్ లో నిర్వహించిన భారత్-ఆస్ట్రేలియా కీలక ఖనిజాల పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణిలో ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయగా.. మరో 259 మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వచ్చే ఏడాది నాటికి వీటిని పూర్తి చేయడం ద్వారా నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా సింగరేణి గుర్తింపు సాధించనుందన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# హస్తలాఘవమేనా!?

## ఆరాటపడుతున్న అభ్యర్థులు • ఆసక్తి చూపని ప్రజలు • ఖమ్మం జిల్లాలో విచిత్ర పరిస్థితి

**ఖమ్మం, జనవరి 3, మహా:** ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయ వేడి రగులుతున్నా, ఓటర్లలో ఆసక్తి ఆవిరైపోతున్న దృశ్యం స్పష్టమవుతోంది. గతంలో ఎన్నికల వేళ గ్రామాలు రాజకీయ చర్చలతో మోగిపోతుండేవి. ఇప్పుడు ఆ ఉత్సాహం మసకబారింది. పార్టీ గుర్తుపై గెలిచిన నాయకులు పదవీకాలం పూర్తయ్యేలోపే ఇతర పార్టీల్లో చేరడం, వ్యక్తిగత ప్రయోజనాలు మాత్రమే చూసుకోవడం ప్రజలను తీవ్రంగా నిరుత్సాహపరుస్తోంది. జిల్లాలో 593 గ్రామ పంచాయతీలు ఉండగా ఎక్కడ కూడా పూర్వ రాజకీయ ఎన్నికల పరిస్థితులు కనిపించడం లేదు. నాయకుల మధ్య చర్చ తప్ప ప్రజలలో మునుపటి ప్రతిస్పందన కనిపించడం లేదు.

### స్వార్థ రాజకీయాలు దెబ్బతీశాయి

ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజాస్వామ్య విలువలపై చిత్తశుద్ధిని ప్రకటించే నాయకులు, గెలిచిన తర్వాత పార్టీ మారడం శృతి మించుతోంది. ఒకప్పుడు ప్రజలు ప్రతినిధులపై పెట్టు కున్న నమ్మకం ఇప్పు డు నాయ కులపై గట్టి అభ్యంతరాలకు దారి తీస్తోంది. ప్రభుత్వాలు మారి నప్పుడు, అధికార పార్టీ కండువాలు ధరించడం సర్వసాధారణమైపోయింది.

### మారుతున్న రాజకీయ సమీకరణాలు

ఇటీవలి ఎన్నికల అనంతరం, కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. బీజేపీ మినహా, ఇతర పార్టీల అభ్యర్థులు కాంగ్రెస్ లో చేరతారని రచ్చబండల చర్చల్లో వినిపిస్తోంది. అభ్యర్థుల విజయం ఓటర్ల కృషితోనే సాధ్యమైనా, గెలిచిన ప్రతినిధులు ప్రజల ఆకాంక్షలను పక్కన పెట్టి అధికారం కోసం వ్యూహాలు పన్నడం వారి పై నమ్మకాన్ని తగ్గించింది.

### ఆసక్తి చూపని ఓటర్లు

ఎన్నికల పట్ల ప్రజల స్పందన రోజురోజుకీ తగ్గిపోతోంది. 'ఎవరు గెలిచినా పని చేయించుకోవాలి' అనే భావన ఓటర్లలో మార్పుకు దారితీస్తోంది. ఓటు వేసే సమయంలో నాయకులపై ఆశలు పెట్టుకుంటున్నా, గెలిచిన తర్వాత వారు పార్టీ మారడం, అభివృద్ధి కంటే వ్యక్తిగత లాభాలపై దృష్టి సారించడం ఓటర్లను నిస్పృహకు గురి చేస్తోంది.

### అభ్యర్థుల ఉత్సాహం, ప్రజల నిర్లక్ష్యం

సమీప స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులు ఉత్సాహంగా ప్రచారం చేస్తున్నా, ప్రజల స్పందన పాక్షికంగానే ఉంది. ప్రత్యర్థి పార్టీల గెలుపుపై కూడా అధికార పార్టీకి మద్దతు ఇచ్చే ధోరణి, స్థానిక స్థాయిలో వన్ సైడ్ సమరానికి దారితీసే అవకాశం ఉంది. కేంద్రంలో బీజేపీ శక్తి చాటుతుండటం, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ ప్రాబల్యం స్థానిక సంస్థల రాజకీయాలను నాటకీయంగా మార్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. వీటన్నింటి మధ్య ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే నాయకులు ఎంతవరకు నిలదొక్కుకుంటారనే ప్రశ్న మిగిలే ఉంది.

### మార్పు కావాలంటున్న ఓటర్లు

ప్రజలు తమ భవిష్యత్తును మారుస్తున్న ఓటు శక్తిని గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. అభ్యర్థులు పార్టీ మారినా, ప్రజల ఆకాంక్షలను గౌరవించాల్సిన బాధ్యతను మరిచి పోకూడదు. ఈ పరిస్థితుల్లో ప్రజలు, నాయకులు తమ వైఖరిలో మార్పు తీసుకురావడం తప్పనిసరి. ఎన్నికల ప్రక్రియపై ప్రజలు చూపుతున్న నిర్లక్ష్యం, నాయకుల ఆచరణ తీరుపై చర్చలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. ప్రతిసారి ఎన్నికల సమయంలో హామీల పంటలు పండించడం కాదు, ప్రజలకు నిజమైన అభివృద్ధి అందించాలన్న లక్ష్యంతో రాజకీయాలు నడవాలి.

| | |
|---|---|
| ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీలు | 589 |
| జిల్లాలో మొత్తం ఓటర్లు | 8,64,702 |
| పురుషులు | 4,18,151 |
| మహిళలు | 4,46,527 |
| థర్డ్ జెండర్స్ | 24 |
| జిల్లాలో ఉన్న బ్యాలెట్ పెట్టెలు | 3,146 |
| పెద్దవి: | 2,294 |
| చిన్నవి: | 825 |
| వార్డులు : | 5,398 |
| పోలింగ్ కేంద్రాలు | 5,438 |

### మొదటి దశలో ఎన్నికలు జరిగేవి..


- కూసుమంచి మండలంలో పంచాయతీలు 41 గ్రామ పంచాయతీలు,364 వార్డులు
- తిరుమలాయపాలెం మండలంలో 40 పంచాయతీలు.. 356 వార్డులు
- ఖమ్మంరూరల్ మండలంలో 31 పంచాయితీలు.. 312 వార్డులు
- నేలకొండపల్లి మండలంలో 32 పంచాయతీలు.. 300 వార్డులు
- ముదిగొండ మండలంలో 25 పంచాయితీలు.. 246 వార్డులు
- కామేపల్లి మండలంలో 24 పంచాయితీలు.. 218 వార్డులు
- మొత్తం 193 పంచాయితీలలో 1,796 వార్డులు

### మొదటి దశలో ఎన్నికలు జరిగేవి..

- ఏన్కూరు మండలంలో 25 పంచాయతీలు, 216 వార్డులు
- తల్లాడ మండలంలో 27 పంచాయతీలు 252 వార్డులు
- కల్లూరు మండలంలో 31 పంచాయితీలు, 288 వార్డులు
- పెనుబల్లి మండలంలో 33 పంచాయితీలు 298 వార్డులు
- సత్తుపల్లి మండలంలో 21 పంచాయతీలు 208 వార్డులు
- వేంసూరు మండలంలో 26 పంచాయతీలు 244 వార్డులు
- సింగరేణి మండలంలో 41 పంచాయతీలు 356 వార్డులు
- మొత్తం 204 పంచాయతీలు , 1,862 వార్డులు

### మూడో దశలో ఎన్నికలు జరిగేవి

- రఘునాథపాలెం మండలంలో 37 పంచాయతీలు, 308 వార్డులు
- కొణిజర్ల మండలంలో 27 పంచాయితీలు 20054 వార్డులు
- వైరా మండలంలో 22 పంచాయతీలు ఉండగా 200 వార్డులు
- ఎర్రుపాలెం మండలంలో 31 పంచాయతీలు ఉండగా 2084 వార్డులు
- మధిర మండలంలో 27 పంచాయతీలు ఉండగా 236 వార్డులు
- బోనకల్లు మండలంలో 22 పంచాయతీలు ఉండగా 210 వార్డులు
- చింతకాని మండలంలో 26 పంచాయతీలు ఉండగా 248 వార్డులు
- మొత్తం 192 పంచాయతీలు ఉండగా 1,740 వార్డులు



Follow: @ANNTELUGU
04-01-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## సింగరేణితోనే మణుగూరుకు ప్రగతి

**మణుగూరు, జనవరి 3 మహా :** నాడు కుగ్రామంగా ఉన్న మణుగూరు నేడు పారిశ్రామికంగా తెలంగాణలోనే ఖ్యాతి గడించడం, పట్టణ ప్రగతికి సింగరేణి సంస్థ ప్రధాన కారణమని, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పరిసర మరియు ప్రభావిత గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు ఫర్నిచర్ పంపిణి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తొలుత ఎమ్మెల్యేకు సింగరేణి జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పూల గుచ్చాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు.సింగరేణి సి యస్ ఆర్ నిధులతో ఏరియాలో ప్రభావిత గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల లకు ఫర్నిచర్ ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఏరియాలో సింగరేణి ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుం దని గతంలో పట్టణంలో 50 ఇల్లు మాత్రమే ఉండేవని ఎటు చూసినా గడ్డి గుడిసెలు ఉండేవని సింగరేణి సంస్థ రాకతో మణుగూరు దినది నంగా అభివృద్ధి చెందిందన్నారు.హెవీ వాటర్ ప్లాంట్, భద్రాద్రి పవర్ ప్లాంట్, బిపిఎల్ లాంటి అనేక ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ సంస్థలు ఏర్పడ్డాయని ఈ సంస్థల వలన కొన్ని వేల కుటుంబాలకు జీవన ఉపాధి కలుగుతుందని పేర్కొన్నా రు.సంస్థ సి ఎస్ ఆర్ నిధులు ఫస్ట్ విడత రెండో విడత పూర్తి చేసుకున్నామని మూడో విడత లో నిరుద్యోగులు అవకాశం పొందేం దుకు గ్రూప్ 1 గ్రూప్ 2 వంటి కోచింగ్ సెంటర్స్, సింగరేణి సంస్థ నెలకొల్పి నిరుద్యోగ యు వతకు బాసటగా నిలవాలన్నారు. అదే విధంగా మణుగూరు గ్రౌండ్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు సింగరేణి సంస్థ కృషి చేయాలని, కోరారు.పరిసర ప్రాంతాల అభివృద్ధి కొరకు సంస్థ ఇప్పటికే అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయమన్నారు. సంస్థ మనుగడ కోసం ఓసి విస్తరణ కొరకు గ్రామస్తులతో మాట్లాడి అందరికీ సరైన న్యాయం చేసే విధంగా సింగరేణి అధికారులు కృషి చేయాలన్నారు. కార్మిక నిరుద్యోగుల ఉపాధి కోసం ఓసి విస్తరణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అనంతరం సింగరేణి ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలకు సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత కంటి ఆపరేషన్లు చేపించుకున్న వృద్ధులకు కళ్ళజోడులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ రాఘవ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసరావు, కార్మిక సంఘాల నాయకులు రామ్ గోపాల్, కృష్ణంరాజు, సింగరేణి అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి



**ఖమ్మం, జనవరి -03:మహా:** పభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, నరేగ, పిఎం శ్రీ, హాస్టల్ లో సదుపాయాలు, తదితర వాటిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ పథకం క్రింద ఎంపికైన పాఠశాలల్లో నిర్దేశించిన అభివృద్ధి పనులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఈ పాఠశాలల్లో లైట్లను గ్రీన్ పాఠశాల కాన్సెప్ట్ ప్రకారం పూర్తి స్థాయిలో ఎల్.ఈ.డీ. గా మార్చాలని, దీనికి సంబంధించి అవసరమైన బల్బులు, లైట్ల వివరాలను తెలంగాణ రెడ్కోతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు కోసం గ్రౌండ్ లెవెలింగ్, ఫెన్సింగ్ పనులు చేపట్టాలని, అవసరమైన మొక్కలను ఉచితంగా పంపిణీ చేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలలో వాటర్ హార్వెస్టింగ్ చర్యల క్రింద ఇంకుడు గుంతల తవ్వకం కోసం ప్రతిపాదనలు తయారు చేసుకోవాలని, గ్రామ పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నరేగా ద్వారా ఈ పనులు చేపట్టాలని అన్నారు.

## గ్రేస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**ఖమ్మం రూరల్, జనవరి 3, మహా:** ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం, పెద్ద తండా గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రైమరీ స్కూల్లలో ని 342 మంది విద్యార్థిని, విద్యార్థులకు గ్రేస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు, బొమ్మలు ,స్నాక్స్ ను శనివారం పంపిణీ చేశారు. వీటిని బిషప్ ఎం జాకబ్ తండ్రి తన స్వహస్తాలతో అందించారు.

# మైనార్టీల కుట్టు మిషన్లు మాయం

### ఇంటి దొంగలే సూత్రధారుల..?




**అశ్వారావుపేట, జనవరి 3, మహా:** మహిళలకు సంఘంటితం చేస్తూ, వారు ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం గతేడాది ఎన్నికల ముందు ఉచిత కుట్టు మిషన్ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి వంద కుట్టు మిషన్ల ను మంజూరు చేసి, ఆయా కుట్టు మిషన్ల ను మైనారిటీ కార్పొరేషన్ ద్వారా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో భద్రపరిచారు. వీటిని గతేడాది జూలై నాటికే అందుబాటులోకి తీసుకొచ్చినా అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటివరకు పంపిణీకి నోచుకోలేదు.

#### మైనార్టీల కుట్టు మిషన్లు మాయం..

నియోజకవర్గానికి చెందిన మైనార్టీ మహిళల లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు 98 కుట్టు మిషన్ల ను ప్రభుత్వం మంజూరు చేయగా, రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా, బీఆర్ఎస్ ప్రభుత్వం అందిం చిన కుట్టు మిషన్ల పథకానికి బ్రేక్ పడింది. దీంతో ఆ నాటి నుంచి కుట్టు మిషన్లు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లోనే మూలుగు తున్నాయి. ఇదే అదునుగా తీసుకున్న గుర్తు తెలియని వ్యక్తులు ఎంపీడీఓ కార్యాలయంలో భద్రపరిచిన 83 కుట్టు మిషన్ల లో మిషన్ ల విడిభాగాలు వారీగా చోరీ కి గురైన వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కార్యాలయం నుంచి మాయం చేసిన కుట్టు మిషన్ల విలువ ఒక్కొక్కటి రూ. 10 వేల చొప్పున రూ. 83 వేలు ఉంటాయని అంచనా. కొద్ది రోజుల క్రితం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఈఓ గదిలో అడ్డుగా ఉన్న ఈ కుట్టు మిషన్ల ను ఖాళీగా ఉన్న ఎంపీపీ గదిలోకి మార్చారు. ఈ క్రమంలోనే కుట్టు మిషన్లు ఉండా ల్సిన వాటి కంటే తక్కువగా ఉండటాన్ని గుర్తించి నట్లు తెలిసింది. అయితే ఈ విషయాన్ని బయటకు రాకుండా అధికారులు,సిబ్బంది జాగ్రత్త పడుతు న్నారు. కాగా ఈ కుట్టు మిషన్లు కార్యాలయానికి చేరిన తర్వాత ఒక ఎంపీడీఓ పదవీ విరమణ చేయగా ఎంపీఈఓ బదిలీ అయ్యారు. ఈ మిషన్ ల చోరీ వెనుక ఎవరి హస్తం ఉందో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంటి దొంగలే సూత్రధారులు అనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

### ఎంపీడీవో వివరణ..

కుట్టు మిషన్ల మాయం పై స్థానిక ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌ను మహా పత్రిక వివరణ కోరగా.. కార్యాలయంలో భద్రపరిచిన కుట్టు మిషన్ భాగాలు మాయమైన విషయం వాస్తవంగా తెలిపారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు.

## కేటీఆర్‌కు ఖమ్మం బిఆర్ఎస్ నేతల శుభాకాంక్షలు

**ఖమ్మం, జనవరి 03, మహా:** 2025 సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో వారు పూల గుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుతూ, పార్టీ నాయకత్వంపై తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా, ఖమ్మం జిల్లా అభివృద్ధి, పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన అంశాలపై చర్చించారు. కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్రానికి మరింత ప్రగతిపథం లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కేటీఆర్ చూపిస్తున్న విశిష్ట దిశానిర్దేశం నేతల హృదయాన్ని గెలుచుకుందని వారు కొనియాడారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**బోనకల్, జనవరి 03, మహా:** మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ ఎమ్మార్వో పూర్ణచందర్ , ఎంపీడీవో ఆర్ రమాదేవి , మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య లు సావిత్రిబాయి పూలే జయంతిని ఉద్దేశించి మాట్లాడతూ ముందుగా మహిళా ఉపాధ్యాయులకు జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలోనే మొట్టమొదటి విద్య ఉపాధ్యాయ ప్రారంభించిన తొలి మహిళా ఉపాధ్యాయులుగా ఆమె గుర్తింపు పొందారన్నారు. దళితుల,స్త్రీల,విద్యావాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయసు కేవలం 18 సంవత్సరాలు ఆదంపతులిద్దరూ జీవిత కాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.